

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం

18వ వసంతంలోకి

# సూర్య అన్నమయ్య

ఆదివారం 9 మార్చి 2025 : పేజీలు 8



# మహిళా సాధికారత ముఖ్యమంత్రి వల్లనే సాధ్యమైంది

- -జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి
- -మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం
- -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి
- -మహిళల భద్రత కోసం డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించు కోబోతున్నాం
- -జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళా సాధికారత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వల్లనే సాధ్యమైందని అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాయచోటి పట్టణంలోని నారాయణ ఫంక్షన్ హాల్ లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు జగన్మోహన్ రాజు, జయచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు ఇచ్చిన ప్రాధాన్యత వల్లే ఆంధ్రప్రదేశ్లో మహిళా సాధికారత సాధ్యమైందని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన డ్వాక్రా గ్రూపుల వల్ల ఎంతోమంది మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించగలిగారన్నారు. దీపం 2.0 కార్యక్రమం ద్వారా మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను మిగతా 2లో

# సృష్టికి మూలం మగువ

- ఓ మహిళ నీకు వందనం
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం...
-ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు.
-అంతర్జాతీయ మహిళా దినోత్సవ చరిత్ర..



**వీరబల్లి మేజర్ న్యూస్ :** ఇల్లు చూసి ఇల్లాలని చూడమన్నారు పెద్దలు. స్త్రీ కుటుంబానికి కళ్ళు, ఇంటికి దీపం ఇల్లాలు.. ఒకప్పుడు నాలుగు గోడలకే పరిమితమైన మహిళలు నేడు అన్వేషించని రంగం లేదు. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానం గా నిలుస్తున్నారు. తాను ఎంచు కున్న రంగంలో తమదైన ముద్ర వేస్తూ సక్సెస్ అందుకుంటున్నారు. తాము ఎవరికీ తీసిపోనని నిరూపించుకుంటున్నారు. వివిధ రంగాలలోని మహిళలు సాధిం చిన విజయా లను గుర్తించడానికి, లింగ సమానత్వాన్ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం 20వ శతాబ్దం ప్రారంభంలో ప్రారంభమైంది. ఈ దినోత్సవ వేడుకలు ఉత్తర అమెరికా, యూరప్ లోని కార్మిక ఉద్యమాల నుంచి ఉ ద్భవించాయి. మొదటి జాతీయ మహిళా దినోత్సవాన్ని యునైటెడ్ స్టేట్స్లో ఫిబ్రవరి 28వ తేదీ, 1909 జరుపుకున్నారు. 1908లో న్యూయార్క్లో జరిగిన వస్త్ర కార్మికుల సమ్మె జ్ఞాపకార్థం సోషలిస్ట్ పార్టీ ఆఫ్ అమెరికా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. న్యూయార్క్ సోషలిస్ట్ మహిళలు, వస్త్ర కార్మికులు తక్కువ పని గంటలు, అధిక వేతనాలు, ఓటు హక్కును డిమాండ్ మిగతా 3లో

# అసెంబ్లీ సాక్షిగా అప్పులపై దొరికిపోయిన కూటమి ప్రభుత్వం



- -జగన్ హయాంలో చేసిన మొత్తం అప్పులు రూ.3.50 లక్షల కోట్లని అసెంబ్లీ సమావేశాలలో ధృవీకరించిన రాష్ట్ర ఆర్థిక మంత్రి
- -అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే రూ.1.50 లక్ష కోట్లు అప్పులు చేసిన చంద్రబాబు
- -అప్పుల బండారం బయటపడుతుందనే ప్రజల దృష్టిని మరల్చేందుకే ఇతర అంశాలను కూటమి పెద్దలు లేవనెత్తుతున్నారు
- -మీడియా సమావేశంలో ఆకేపాటి, గడికోట శ్రీకాంత్ రెడ్డి

2లో

# కారు బోల్తా.. బాలుడు మృతి

- -పుణ్యక్షేత్రమైన పాలకొండ రాయుడు వద్దకు వెళుతుండగా ఘటన
- - చిన్నారి మృతితో కన్నీటి పర్వమైన సంఘటన ప్రాంతం



3లో



సూర్య

ఆదివారం
9 మార్చి 2025

# అసెంబ్లీ సాక్షిగా అప్పులపై దొరికిపోయిన కూటమి ప్రభుత్వం

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర అప్పులపై కూటమి పార్టీలు దొరికిపోయాయని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి లోని వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర నాధ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష లతో కలసి ఆయన పాల్గొన్నారు. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి రావడం కోసం ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను ఎన్నైనా చెప్పొచ్చ న్నారు. అయితే సత్య దూరమైన చంద్రబాబు నాయుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని, ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తూ, ఎన్నో రకాలుగా గత ప్రభుత్వం పేద ప్రజలకు మేలు చేస్తున్నా చంద్రబాబు దుష్ప్రచారం చేశార న్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వం రూ 10లక్షల కోట్లు అప్పు చేసిందని చంద్రబాబు, రూ14 లక్షల కోట్లు అప్పు చేసిందని బిజెపి నాయకురాలు పురేందేశ్వరి ఆరోపణలు చేసిందన్నారు. అలాగే వాళ్ళ మనుషుల నోట రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని మభ్యపెట్టే మాటలు చెప్పించారన్నారు. నిజంగా అప్పులు చేసారోమోనని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారన్నారు. ఎన్నికల అనంతరం తొలి అసెంబ్లీ సమావేశంలో అప్పులపై నోట్ వచ్చిందన్నారు. రూ.7.80 లక్షల కోట్లు ఉంటే, అందులో రూ.3.50 లక్షల కోట్లు గత ప్రభుత్వంలోనే జరిగాయన్న వాస్తవాలను అసెంబ్లీలో ప్రజెంట్ చేశారని తెలిపారు. అయినా కూటమి పార్టీ నేతలు దుష్ప్రచారం ఆపలేదని, రూ 14 లక్షల కోట్లు అప్పులు చేశారని, జగన్ ఆర్థిక విధ్వంసం చేశారని మాట్లాడారన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రాతపూర్వకంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అప్పులు రూ 3.50 లక్షల కోట్లు మాత్రమే అని ధ్రువీకరించారన్నారు. ప్రస్తుతం ఉన్నటువంటి అప్పుల్లో 50 శాతం అప్పటి చంద్రబాబు ప్రభుత్వంలో జరిగాయని స్పష్టం చేశారన్నారు. ప్రస్తుతం గద్దెనెక్కి సంవత్సరం కూడా కాలేదు అప్పుడే చంద్రబాబు లక్ష 50 కోట్లరూపాయలను అప్పు చేశారని రికార్డుల ద్వారా తెలుస్తోందన్నారు.


జగన్ ప్రభుత్వం రూ 14 లక్షలు కోట్లు అప్పు చేసిందని మభ్యపెట్టిన అసత్యాలను ప్రచారం చేసినవారు క్షమాపణ చెప్పాలన్నారు. అసత్య ఆరోపణలు దుష్ప్రచారాలు చేయడమే లక్ష్యంగా చంద్రబాబు పెట్టుకుని ప్రజలను తప్పుదోవ పట్టించారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది చంద్రబాబేనన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రానికి ఆదాయం తగ్గినా పేద ప్రజలకు అన్యాయం జరగకుండా, అప్పులు బ్యాలెన్స్ షీట్ మైంటైన్ చేస్తూ గత ప్రభుత్వం పాలన సాగించింద న్నారు. చంద్రబాబు అప్పుల బండారం బయటపడుతుందని ప్రజల దృష్టిని మరల్చేందుకు రకరకాలుగా పేపర్లలో రాయిస్తున్నారన్నారు.

**పులివెందులలో ఎవరు చనిపోయినా వివేకానందరెడ్డి హత్యకు ముడిపెట్టడం ఏంటి?**

పులివెందులలో ఎవరు చనిపోయినా వివేకానంద రెడ్డి హత్యకు ముడిపెట్టడం ఏంటని శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడున్నది మీ ప్రభుత్వమే కదా మీ చేతిలోనే సిఐడి, ఇతర విచారణ సంస్థలు ఉన్నాయి కదా, వాస్తవాలను ఎందుకు వెలికి తీయలేకున్నారన్నారు. జగన్ కు స్వయాన మామ ఈసి గంగిరెడ్డి చనిపోతే వివేకానందరెడ్డి హత్యకు ముడిపెట్టుతున్నారని, డాక్టర్ అభిషేక్ రెడ్డి అనారోగ్యంతో నెలలపాటు హాస్పిటల్స్ లలో వైద్యం పొందుతూ చనిపోయినా వివేకా హత్యకు లింక్ పెడతారని, వాచ్ మన్ రంగన్న అనారోగ్యంతో మరణించినా లింక్ లు ఎందుకు పెడుతున్నారని నిలదీశారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ బాధ్యత రహితంగా మీరు మాట్లాడడం సిగ్గు అనిపించలేదా, బాధ అనిపించదా అని ఆయన ప్రశ్నించారు.

# మహిళా సాధికారత ముఖ్యమంత్రి వల్లనే సాధ్యమైంది

**(మొదటి పేజీ తరువాయి)**ఇచ్చే పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ సంవత్సరం మే నెల నుండి తల్లికి వందనం కార్యక్రమం చేపడుతు న్నట్టుగా తెలిపారు. బడ్జెట్ 2025-26 సంవత్సరానికి మహిళ సాధికారతకు పెద్దపీట వేస్తూ నాలుగువేలు ఎనిమిది వందల కోట్లకు పైగా బడ్జెట్ కేటాయించార న్నారు. గతంలో స్పీకర్ గా పనిచేసిన ప్రతిభా భారతి కానివ్వండి ప్రస్తుతం హోం మంత్రిగా పనిచేస్తున్న వంగలపూడి అనిత ఇలాంటి ఎంతోమంది మహిళలను అగ్రస్థానం లో నిలబెట్టిన ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. అన్నమయ్య జిల్లాలో 25 వేల లావాదేవీలతో నాణ్యతతో కూడిన వస్తువులను విక్రయం చేసేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్ కు, జిల్లా యంత్రాంగానికి శుభాభినందనలు తెలిపారు. అమెజాన్ ఫ్లిప్కార్ట్ వంటి డిజిటల్ కామర్స్ ఉన్న ప్రస్తుత ప్రపంచంలో మహిళల ద్వారా ఉత్పత్తి అవుతున్న వస్తువులకు డిమాండ్ ఉందంటే అది అన్నమయ్య జిల్లా మహిళల ప్రత్యేకత అన్నారు. ఇటువంటి ఎన్నో ఘనతలు సాధించిన అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్నందుకు ఎంతో గర్విస్తున్నట్లుగా పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రతి జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని ఘనంగా జరుపుతున్నామ న్నారు. మదనపల్లి కు చెందిన భవాని ని స్ఫూర్తిగా తీసుకొని మహిళలందరూ ఆర్థిక, సామాజిక అభివృద్ధి పొందాలని సూచించారు. అన్నమయ్య జిల్లా జిడిపిలో 23వ ర్యాంకులో ఉన్నప్పటికీ అన్నమయ్య జిల్లాలోని మహిళలు డిజిటల్ కామర్స్ లో ఎంతో ముందు ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాలోని మహిళలు చేసిన ఉత్పత్తులను విక్రయం చేసి 25 లక్షల



రూపాయల విలువతో 25 వేల లావాదేవీలు జరగడం ఇందుకు ఉదాహరణ అని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో లక్ష్యాధికారులుగా మారిన మహిళలను సత్కరించుకోవడం ఆనందదాయకమన్నారు. మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్ది వారి ద్వారా మరింత మందికి స్ఫూర్తినిచ్చి జిల్లా వ్యాప్తంగా మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నేడు డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న 635 ఎస్హెచ్జి గ్రూపు మహిళలకు దాదాపు 90 కోట్ల రుణాలను అందిస్తున్నామని, ఎస్సీ ఎస్ హెచ్ జి గ్రూపులకు పీఎం ఏజేఏవై పథకం కింద 46 మందికి 76 లక్షల రూపాయల రుణాలను అందిస్తున్నట్లుగా పేర్కొన్నారు. మెప్మా ఆధ్వర్యంలో నిర్వహింప బడుతున్న 109 మందితో కూడిన ఎస్హెచ్జి గ్రూపులకు 17 కోట్ల రూపాయల రుణాలను అందిస్తున్నట్లుగా పేర్కొన్నారు. మెప్మా ఆధ్వర్యంలో 614 మంది మహిళలకు జాతీయ అప్రెంటిస్ శిక్షణ కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభిస్తున్నామని ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు నైపుణ్య అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ కార్యక్రమం ద్వారా 87 మంది మహిళలకు 86 లక్షల రూపాయల రుణాలను అందిస్తు న్నట్లుగా పేర్కొన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పీఎం ఈజీపి కార్యక్రమంలో భాగంగా రెండు కోట్ల రూపాయల రుణాలను మహి ళలకు అందిస్తు న్నామని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ మరియు ఉచితంగా టైలరింగ్ మిషన్లను అందిస్తున్నామన్నారు. జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలన కోసం ప్రభుత్వ యంత్రాంగం ఎంతో కృషి చేస్తుందని అయినప్పటికీ అక్కడక్కడ బాల్య వివాహాలు జరుగుతున్నా యని వీటిని సమూలంగా నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ మహిళలు కేవలం కుటుంబ పోషణలోనే కాకుండా దేశ ఆర్థిక అభివృద్ధికి ఎంతో పాటు పడుతున్నారని వారి భద్రత చాలా ముఖ్యమని పేర్కొన్నారు. మహిళల భద్రత కోసం శక్తి మొబైల్ యాప్ ను ఈరోజు ప్రారంభించినట్లుగా పేర్కొన్నారు ఈ యాప్ ఉపయోగించుకుని మహిళలకు ఎటువంటి అభద్రత ఎదురైన కేవలం ఒక బటన్ నొక్కితే పోలీసులకు సమాచారం వెళుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెక్నాలజీని అన్ని రంగాలలో ఉపయోగించడం అందరికీ తెలిసిందే అన్నారు. ఇందులో భాగంగానే డ్రోన్ల ను మహిళా భద్రత కోసం ఉపయోగించడం ప్రారంభించా మన్నారు. అన్నమయ్య జిల్లాలో భరోసా కార్యక్రమం ప్రారంభిస్తు న్నట్లుగా తెలిపారు ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని



అన్ని పాఠశాలలో సంక్షేమ హాస్టళ్లకు ఒక పోలీసును ఏర్పాటు చేస్తామని ఆ పోలీస్ కు ఎటువంటి సమాచారం అయినా తెలుపవచ్చని పేర్కొన్నారు. అతి త్వరలోనే మహిళలు తమ సమస్యలను తెలిపేందుకు డ్రాప్ బాక్స్ అన్ని సంస్థలలో ఏర్పాటు చేసే కార్యక్రమం మొదలు పెడతామని తెలిపారు. మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆర్జెడి రోహిణి, ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దీప్తి, జిల్లా ఐసిడిఎస్ అధికారి రమాదేవి మాట్లాడుతూ 21వ శతాబ్దంలో మహిళలు అని రంగాలలో ఎంతో ప్రగతి సాధించారని, ఇంకా ఎంతో ప్రగతి సాధించాల్సి ఉందని పేర్కొన్నారు. కుటుంబంలో మహిళా సాధికారతకు తల్లి కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఆడపిల్లలను మగ పిల్లలను సమానంగా పరిగణించే సంస్కృతి కుటుంబం నుంచే ప్రారంభం అవ్వాలని పేర్కొన్నారు. అనంతరం టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు వల్లనే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సాధ్యమైందని, టిడిపి ప్రభుత్వం అన్ని రకాలుగా మహిళలకు చేయూతని స్తోందని పేర్కొన్నారు. తంబళ్లపల్లి టిడిపి పార్టీ నాయకుడు జయ చంద్ర రెడ్డి మాట్లాడుతూ ఎన్టీ రామారావు, నారా చంద్రబాబు నాయుడు లు మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఎస్ హెచ్ జి గ్రూపులను ఏర్పాటు చేసి సమాజంలో మహిళలకు ఉన్నత స్థానాన్ని ఇవ్వడంలో నారా చంద్రబాబు నాయుడు పాత్ర ఎనలేనిదని కొనియాడారు. రాజంపేట టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ మహిళలకు ఆస్తిలో హక్కు ఇచ్చే చట్టాన్ని ఎన్టీ రామారావు తీసుకువచ్చి మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేశారన్నారు. మదనపల్లి కు చెందిన భవాని మాట్లాడుతూ ఒకప్పుడు డ్రాప్ అవుట్ గా ఉన్న తనకు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ వారు ఎంతో సహకారం అందించారని, తాను ప్రస్తుతం అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టుమాస్టర్ గా పనిచేస్తున్నానని, తనను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లాలో వివిధ శాఖలకు చెందిన ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, లక్షాధికారులుగా మారిన మహిళలకు శాలువా మరియు మొమెంటులతో సత్కరించారు.



# అనుమతులు లేకుండా అర్ధరాత్రి మట్టి మాఫియా

## -విలేకరులపై దౌర్జన్యం -జేసిపి యజమానిపై ఫిర్యాదు



**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఎటువంటి అనుమతులు లేకుండా అర్ధరాత్రి సమయంలో మట్టి మాఫియా చెలరేగిపోతోంది దీంతో గ్రామస్తులు, రెవెన్యూ అధికారులకు పోలీసు అధికారులకు పాత్రికేయులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లిన పాత్రికేయులపై తిరుమల జెసిపి యజమాని వెంకటేష్ దురుసుగా మాట్లాడడంతో శనివారం ఎస్సై ముత్యాల శ్రీనివాసులకు విలేకరులు కలిసి ఫిర్యాదు చేశారు. విలేకరులపై దురుసుగా ప్రవర్తించిన జెసిపి ఓనర్ పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. వివరాలలోకి వెళితే శుక్రవారం అర్ధరాత్రి సమయంలో జెసిపి ట్రాక్టర్లతో మట్టిని ప్లాట్లు వేసే అందుకోసం ఇటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న వ్యక్తులను గ్రామ ప్రజలు అడ్డుకొని సంబంధిత అధికారులకు విలేకరులకు సమాచారం ఇవ్వడంతో న్యూస్ కవరేజ్ కి వెళ్ళిన విలేకరులపై జెసిపి ఓనర్ వెంకటేష్ విలేకరులను బెదిరించి దుర్భాషలాడాడు విషయం పై ఎస్ఐకి తరణం స్టాఫ్ రిపోర్టర్ అరుణ్ నాయుడు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయంపై ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు స్పందిస్తూ గతంలో ఆ వ్యక్తి పై కేసు కూడా ఉందని చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పాల్గొన్నారు.

## నాటు సార స్థావరాలపై దాడులు




**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు రాయచోటి సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ మరియు రాయచోటి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ వరప్రసాద్ సూచనల మేరకు శనివారం అనగా 08 నాడు సుండుపల్లి ఎస్సై ముత్యాల శ్రీనివాసులు మరియు హెడ్ కానిస్టేబుల్ బి డి నాయక్ కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్ హోంగార్డు జిలాని భాష మరియు సి పి ఓ కలిసి సుండుపల్లి మండలం తూర్పు మాలపల్లి సమీపంలో సిద్ధంగా ఉంచిన 300 లీటర్ల ఎఫ్ జె వాష్ ను ధ్వంసం చేసినట్టు తెలిపారు . ఎవరైనా సరే మండలంలో నాటు సారా కాచిన, అమ్మిన చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలియజేశారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 150 కేసులు పరిష్కారం

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో 150 కేసులు పరిష్కారం జరిగాయి. ఉదయం తంబళ్లపల్లి సివిల్ కోర్టు ఇన్చార్జ్ శిరీష్ ఆధ్వర్యంలో జరిగిన లోక్ అదాలత్ లో ఇరువర్గాల ఆమోదంతో సిపి ఐపిఎస్ ఏడు కేసులు, ఓఎస్2,ఈపి1, ఎస్ పి సి అడ్మిషన్లు 140 కేసులను పరిష్కరించారు. కేసుల పరిష్కారం ద్వారా రూ 12,57,933 నగదు రికవరీ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శిరీష్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పెండింగ్ లో ఉన్న కేసులతో కక్షిదారులు ఇబ్బందులు ఎదుర్కొనే కన్నా రాజీమార్గంలో ఇరువర్గాలు మాట్లాడుకొని సమస్య పరిష్కరించుకోడానికి ఈ అదాలత్ వారిదిగా నిలిచినట్లు చెప్పారు. లోక్ అదాలత్ లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జనార్దన్ రెడ్డి, న్యాయవాదులు, లోక్ అదాలత్ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.





# మహిళా దినోత్సవ సందర్భంగా వృద్ధులకు నిత్యావసరాలు పంపిణీ

**రాయచోటి ప్రతినిధి,మేజర్ న్యూస్ :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షులు దివిటి పద్మ యాదవ్ మరియు మహిళా కార్యవర్గం అందరూ కలిసి శనివారం నాడు పలుసేవ కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా తిరుపతి నాయుడు కాలనీలో డాక్టర్ మదన్మోహన్ రెడ్డి వృద్ధుల కోసం స్థాపించినటువంటి లక్ష్మీ వృద్ధ ఆశ్రమంను సందర్శించి అక్కడ మహిళలతో మరియు అందరితో కలిసి వారితో ఎంతో సంతోషంతో వారిని ఉత్సాహపరిచి వారందరికీ మేము తోడు ఉంటాము అని చెప్పడం జరిగింది. అనంతరం అక్కడ ఉన్న వృద్ధులకు మెడికల్ చెకప్ బిపి, షుగర్ వంటివి చేసి వారికి కావలసిన కొన్ని రకముల సోప్స్, బ్రేష్ లు, పేస్టు, పెర్ఫ్యూముడ్ పెనాల్సు , అలాగే పండ్లు అందజేయడం జరిగిందన్నారు. ప్రతి నెల వచ్చి వారందరికీ హెల్త్ చెకప్స్ చేస్తామని ఆమె ఇవ్వడం జరిగిందన్నారు. తరువాత ఎన్జీవోమునందు జరిగిన మహిళా దినోత్సవ సభ ఆహ్వానం మేరకు వెళ్లి అక్కడ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ లో పనిచేసే డాక్టర్స్ కు సిస్టర్లకు మరియు అన్ని రంగంలో పనిచేసే వారికి , వారి చేసే వైద్య సేవలు ,మహిళల విలువలు ,వారి యొక్క హక్కులు , అన్ని రంగాలలో మహిళ ముందున్నారని అలాగే రాజకీయ రంగంలో కూడా మహిళను ముందుకు రావాలని కోరినారు.

# ప్రతి మహిళను గౌరవించాలి : డాక్టర్ ప్రకాష్



**సిద్ధవటం మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళదినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి మహిళను గౌరవించాలని డాక్టర్ ప్రకాష్ అన్నారు మండల కేంద్రమైన సిద్ధవటం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ మహిళలు సమాజానికి మార్గదర్శకులుగా నిలిచారని, రాణి రుద్రమదేవి వంటి ధైర్యవంతులు కేవలం యుద్ధ రంగానికి పరిమితం కాకుండా పరిపాలన సామర్థ్యాన్ని కూడా నిరూపించారని ఆ ధైర్యం నేటికీ మహిళల్లో కొనసాగుతుందని నేడు, మహిళలు ఎన్నో రంగాలలో విజయం సాధిస్తున్నారని, స్త్రీ లేనిదే మనుగడలేదని వైద్యరంగంలో మహిళా వైద్యాధికారులు చేస్తున్న కృషి మరవలేని విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వరప్రసాద్,, జోష్న, శివాని, నర్సింగ్ స్టాఫ్, సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

# కారు బోల్తా.. బాలుడు మృతి : నలుగురికి తీవ్ర గాయాలు



**రామాపురం మేజర్ న్యూస్:** చిత్తూరు కర్నూలు 40వ జాతీయ రహదారి మండల పరిధిలోని పాలన్న గారిపల్లి వద్ద శనివారం కారు బోల్తా పడిన ఘటనలో దర్శత్ సాయి(1) బాలుడు మృతి చెందగా నలుగురు తీవ్ర గాయాలు పాలైన ఘటన మండలంలో చోటుచేసుకుంది పోలీసు వివరాలు మేరకు గుర్రంకొండ టౌన్ కు చెందిన పాలకొండ రాయుడు తన కుటుంబ సభ్యులతో కలిసి AP03BZ 7792 నెంబర్ గల కారులో పాలకొండలోని పాలకొండ రాయుని వద్దకు బయలుదేరారు మండల పరిధిలోని పాలన్న గారి పల్లె రోడ్డు పైన కుక్క కనిపించడంతో కుక్కను తప్పించబోయి డ్రైవర్ కారును ప్రక్కకు తిప్పడంతో కారు అదుపుతప్పి బోల్తా పడింది ఈ ఘటనలో దర్శత్ సాయి(1) మృతిచెందగా డ్రైవర్ రాఖి నాగేష్ మౌనిక పూజిత లు గాయాల పాలయ్యారు. సంవత్సరం బాలుడు ప్రమాదంలో మృతిచెందగా ఆ ప్రాంతమంతా కన్నీటి పర్వము అయినది. గాయపడిన వారిని 108లో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు.

## సృష్టికి మూలం మగువ

చేస్తూ నిరసన తెలిపారు. అలా మహిళా దినోత్సవ వేడుకలు ప్రారంభమ య్యాయి. అవును యూరోపియన్ కార్యకర్తలు మహిళలకు ప్రత్యేక రోజును కేటాయించాలని ప్రచారం ప్రారంభించారు. తమ ఓటు హక్కును డిమాండ్ చేశారు. అంతేకాదు సమాన వేతనం,పని హక్కుల కోసం నాయకత్వం వహించారు. ఈసారి ఈ ర్యాలీలలో పది లక్షల మందికి పైగా పాల్గొన్నా రు. తరువాత 1910లో కోపెన్హాగన్లో జరిగిన అంతర్జాతీయ మహిళా సమావేశంలో క్లారా జెట్కిన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతిపాదించారు. ఆ ఆలోచన ఆమోదించబడింది. యూరోపియన్ దేశాలలో మొదటిసారి మహిళా దినోత్సవ నిర్వహణ...ఈ మహిళా దినోత్సవాన్ని మొదటి సారిగా 1911లో అనేక యూరోపియన్ దేశాలలో జరుపుకున్నారు. అయితే ఐక్యరాజ్య సమితి అధికారికంగా 1975 లో మహిళా దినోత్సవాన్ని జరపడం ప్రారంభించింది. రెండు నంవత్సరాల తరువాత 1977లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం సభ్య దేశాలను మార్చి 8ని మహిళా హక్కులు, ప్రపం చ శాంతి కోసం ఐక్యరాజ్యనమితి దినోత్సవంగా ప్రకటించమని ఆహ్వానించింది. ఆ విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 8న అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రత్యేక మహిళాదినోత్సవాన్ని అప్పటి నుంచి మార్చి 8వ తేదీన జరుపుకోవడం మొదలు పెట్టారు. 2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రాముఖ్యతప్రతి సంవత్సరం మహిళా దినోత్సవాన్ని ఒక థీమ్తో జరుపుకుంటారు. ఈ సంవత్సరం ఇతి వృత్తం క్రియాశీలత. ఈ సంవత్సరం థీమ్ మహిళలు, బాలికల హక్కులు, సమానత్వం, సాధికారతపై ఆధారపడి ఉంటుంది. అంతే కాదు ఇది మహిళల జీవితాలను మెరుగుపరచడానికి, వేగవంతమైన పురోగతికి పిలుపునిస్తుంది. ఇది మహిళలకు సాధికారత కల్పించడానికి, సమాన అవకాశాలను అందించడానికి.. వివక్షను తొలగించడానికి చర్యలు తీసుకోవడానికి ప్రజలను, ప్రభుత్వాలను, సంస్థలను ప్రేరేపిస్తుంది. అంతేకాదు ఈ ఏడాది థీమ మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ విజయాలను గుర్తించడం గురించి, అలాగే మహిళల హక్కులు, సమానత్వం గురించి అవగాహన పెంచడం దీని లక్ష్యం.. కనుక ఈ రోజు ప్రపంచంలోని మహిళలకు అత్యంత ముఖ్యమైనది. అందువల్ల మహిళా దినోత్సవం రోజున ప్రభుత్వంతో సహా వివిధ సంస్థలు అవగాహన కార్యక్రమాలు, ప్రచారాలు, ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తాయి.

# చమర్తి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

### టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్





**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలంలోని ఆడ పూరులో వెలిసిన శ్రీ మంచాలమ్మ ఆలయం నందు జాతర సందర్భంగా ఈనెల 8 నుండి 21 తేది వరకు మంచాలమ్మ క్రికెట్ టోర్న మెంట్‌కు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు సహకారంతో నిర్వహిస్తున్న టోర్న మెంటు ను శనివారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్ లు ఇరు జట్లను పరిచయం చేసుకొని అనంతరం టాస్ వేసి మ్యాచ్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించడంలో జగన్మోహన్ రాజు ముందుంటారు అని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని గెలుపు ఓటములు సమా నంగా తీసుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ క్రీడలకు ప్రత్యేక గుర్తింపు ఇస్తుందని రాష్ట్రంలో క్రీడలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్స హిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి , పాటూరు గ్రామ టిడిపి అధ్యక్షులు గంధం గంగాధర్, ముమ్మడిశెట్టి రమేష్, క్రికెట్ టోర్నమెంట్ కార్య నిర్వాహకులు రాజా, రిషి, భాను ,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### ప్రతి మహిళా విద్యావంతురాలు కావాలి – టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** మహిళలు అన్ని రంగాలలో రాణించి ఆర్థికాభివృద్ధి చెందాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయ చోటి పట్టణంలోని నారాయణ కళ్యాణ మండపంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ ప్రసాద్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి లతో కలిసి మహిళా దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అని రంగాలలో రాణిస్తున్నారని ప్రతి మహిళా విద్యావంతురాలై ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలన్నారు. మహిళల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రోత్సాహమిస్తుందని విద్యార్థినిలు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అంది పుచ్చుకోవాలన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకు రాగలమని, ఆడపిల్లలకు చదువు ఎంతో అవసరమని, తల్లిదండ్రులు ఆడ, మగ అనే తేడా లేకుండా పిల్లలిద్దరినీ సమానంగా చదివించాల న్నారు. మహిళల శక్తి సామర్థ్యాలను వారి కుటుంబ అభివృద్ధికే కాకుండా సమాజ అభివృద్ధికి తోడ్పాటు అయ్యేలా ప్రతి మహిళా ముం దుకు రావాలన్నారు. ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ సంక్షేమపథకాలనుమహిళలపేరుమీదనేఅందించడం జరుగుతున్నద న్నారు. నేడు పురుషులకు ధీటుగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఇలా ప్రతి మహిళ వివిధ రంగాలలో తమకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమములోవివిధశాఖలఅధికారులు,ప్రజాప్రతినిధులు, సిడిపి ఓలు, సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ కార్పొరేషన్ లోన్ల పేరుతో మోసం

- కూటమి ప్రభుత్వం బీసీలకు పంగనామం
- బీసీలకు న్యాయం చేసింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం
- వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఆంధ్రరాష్ట్రంలోబీసీకార్పొరేషన్ లోన్ల పేరుతో మోసం చేస్తున్నది కూటమి ప్రభుత్వం అని వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ అన్నారు. శనివారం నాడు పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్ర మొత్తం మీద కేవలం 35వేల నుంచి 40 వేల మందికి కూడా బీసీలకు న్యాయం చేయడం లేదన్నారు. ఒక్క జిల్లాకి పదివేల నుంచి 15 వేల మంది లోన్లు అప్లై చేసుకుంటే కేవలం జిల్లాకి 1000 నుంచి 1300 మందికి మాత్రమే లోన్లు వచ్చాయన్నారు. అది కూడా కూటమి నాయకుల రికమండేషన్ ఉంటేనే బీసీలకు లోన్లు వచ్చాయన్నారు. చంద్రబాబు నాయుడు మాటలు నమ్మి బీసీలు కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వం బీసీలకు నిలువునా మోసం చేస్తున్నదన్నారు. కానీ ఆ రోజు జగన్మోహన్ రెడ్డి పార్టీలు చూడలేదు ప్రాంతాలు చూడలేదు కులం చూడలేదు ప్రతి బీసీకి న్యాయం చేశారన్నారు. వైయస్సార్ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఒక్క నేతన్న నేస్తం 82,000 మందికి ఏడాదికి 24 వేల రూపాయలు చొప్పున ఐదు సంవత్సరాల్లో ఒక్కొక్కరికి లక్ష ఇరవై వేల రూపాయలు వాళ్ళఅకౌంట్‌లోడైరెక్టుగా జమ చేశారన్నారు. చంద్రబాబు నాయుడు ఇప్పటికే ప్రజలను మోసం చేస్తూనే ఉన్నాడు అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ నాయ కులు జనం రవీంద్ర యాదవ్,మాజీ జిల్లా బీసీ సెల్ ఉపఅధ్యక్షులు సంజీవయ్య. అన్న మయ్యజిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సాంబయ్య, తమ్మలపల్లి బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి శేఖర, రెడ్డిహరితంబళ్లపల్లి బూత్ కమిటీ అధ్యక్షులు, సర్పంచ్ ఈశ్వరయ్య,పాల్గొన్నారు.

## జ్ఞానోదయ స్కూల్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**మదనపల్లి టౌన్ మేజర్ న్యూస్:** ప్రజా చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో స్థానిక ప్రశాంత్ నగర్ జ్ఞానోదయ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల నందు డాక్టర్ గొల్లపూడి తిరు పతిరావు అధ్యక్షతన బి.టి.కళాశాల పూర్వ కరస్పాండెంట్ వై. ఎస్. మునిరత్నం ముఖ్య అతిథిగా జ్ఞానోదయ పాఠ శాల కరస్పాండెంట్ కామకోటి ప్రసాదరావు, ఆత్మీయ అతిథిగా మిట్స్ ఇంజనీరింగ్ కాలేజీ అసిస్టెంట్‌ప్రొఫెసర్ మంజు ప్రీతం రచించిన నూతన గ్రంథం మినీ కలం కవితలు – మనోభావాలు కవితా సంపుటి ఆవిష్కరణతో పాటూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందులో ప్రముఖ కథ నవలా రచయిత టీఎస్ ఏ కృష్ణమూర్తి గ్రంథం యొక్క లోటు పాట్లను కూలంక షంగా సభికులకు పరిచయం చేయగా, ఢిల్లీ యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ జ్ఞాని చంద్రశేఖర్ శర్మ సమీక్ష గావించారు. గ్రంథ కర్త మంజు ప్రీతం తాను అభయాంత్రిక విద్యాధికుడినైనా తెలుగు భాష మీద ఆసక్తితో సాహితీరంగంలోనికిప్రవేశించిన వైనాన్ని వివరిం చారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని డిస్ట్రిక్ట్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ శకుం తలమ్మ,జుడిషియల్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనలక్ష్మి,లైబ్రేరియన్ వసంత కుమారి,రిటైర్డ్ హెడ్మాస్టర్ వై. శాంత కుమారి,ఇంగ్లీష్ లెక్చరర్ మోహన వల్లి, డాన్స్ టీచర్సరస్వతి,వాస్తు శాస్త్రజ్ఞురాలు కళా వతితదితరస్త్రీమూర్తులను సప్తమాతృ కలుగా అభివర్ణించి ప్రజా చైతన్య స్రవంతి వారిచే సత్కరించడంజరిగింది. వసంత కుమారి ఆధ్వర్యంలోకేక్‌కట్‌చేసి శకుంత లమ్మను పలువురు పూలమాల శాలువలతో సన్మానిం చారు. ఈకార్యక్రమంలోఎన్.ముని గోపాల కృష్ణ,జి.శ్రీధర్,ఎస్.కృష్ణకుమార్, జగన్మోహన్ గాంధీ, కొడవటి ప్రభాకర్, వై నరసింహారెడ్డి, కలవకుంట్లకోదండరాజన్,డైరెక్టర్‌ఎం రాజేం ద్రబాబు,కావ్యరామచంద్రారెడ్డి,బి చంద్రశేఖర్ నాయుడు,వి.కృష్ణమూర్తి,వి.యం. నాగరాజ, జి. రామ్మోహన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.





# మందగిరి శనీశ్వరుడికి ప్రత్యేక పూజలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** కడపచెన్నైజాతీయరహదారి కనుమలోపల్లి లో వెలసిన శ్రీ మందగిరి శనేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉదయం స్వామి వారికి విశేష పూజలు జరిగాయి. జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి తైలాభిషేకం పూజలు నిర్వహించారు. శనీశ్వరుడికి పూజలు చేస్తే సకల దోషాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం అందులో భాగంగా భక్తులు ఉదయం నుంచి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జిల్లా ఇన్చార్జి మంత్రికి ఘన స్వాగతం పలికిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా ఇంఛార్జ్ మంత్రి రాష్ట్ర రోడ్లు, భవనాలు మౌళిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రిబీసీజనార్దన్‌రెడ్డికిశనివారం రాయ చోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పూలబొకేఅందజేసిఘన స్వాగతం పలికారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# మహిళలను అందరూ గౌరవించాలి




- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- జిల్లా వ్యాప్తంగా మహిళలు విద్యార్థులతో ర్యాలీలు, ప్రధాన కూడళ్లలో మానవహారాలు నిర్వహించిన పోలీసు అధికారులు
- మహిళలకు ప్రతి విషయంలో తోడుగా నిలవాలి
- జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా జిల్లా పోలీసు అధికారులు ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు రాయచోటి పట్టణంలోని శివాలయం కూడలి దగ్గర, మహిళలు, విద్యార్థినీలతో కలిసి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. బంగ్లా కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ మహిళల ప్రాముఖ్యత, వారు సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. మహిళా సాధికారతకు కృషి చేస్తామని, మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు. మహిళలు సమాజానికి వెలుగు నిస్తున్నారన్నారు. మహిళల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ కృషి చేస్తారన్నారు. మహిళా సాధికారతకు పోలీసులు సహకరిస్తారన్నారు. మహిళ లందరూ సురక్షితమైన, సంతోషకరమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. మహిళల గురించి సమాజంలో విలువైన సూచనలు ఇచ్చారు. మహిళలు గౌరవించబడాలి, మహిళలను గౌరవించడం అనేది కేవలం మర్యాదకు సంబంధించిన విషయం మాత్రమే కాదు, ఇది ఒక బాధ్యత. మహిళలను గౌరవించడం అనేది లింగ సమానత్వాన్ని ప్రోత్సహిస్తుందని, మహిళలను ఆర్థికంగా మరియు సామాజికంగా అభివృద్ధి చెందడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని, వారిని గౌరవించినప్పుడు వారు సురక్షితంగా భావిస్తారన్నారు. వారు ఆరోగ్యకరమైన సంబంధం ఏర్పరచుకోవడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని, మహిళలను ఎప్పుడూ కించ పరచవద్దని, వారి లక్ష్యాలను సాధించడానికి వారికి మద్దతు ఇవ్వాలని వారిని ప్రోత్సహించాల న్నారు. మహిళలపై హింసను ఎప్పుడు సహించవద్దని దానిని ఖండించాలని, మహిళ లను గౌరవించడం అనేది ఒక నిరంతర ప్రక్రియల కొనసాగాలని ఇది మన అందరి బాధ్యత అని గుర్తు చేశారు. మహిళలకు తోడుగా నిలబడడం అనేది చాలా ముఖ్యమైన విషయం, సమాజంలో మహిళలు ఎదుర్కొనే వివిధ రకాల సమస్యలు సవాళ్లను అధిగమించడానికి వారికి మద్దతు అవసరం అన్నారు. మహిళలకు తోడుగా నిలబడటం అంటే కేవలం మాటల్లో చెప్పడం కాదు చేతల్లో చూపించాలన్నారు. మహిళలు చదువుకోవడానికి ప్రోత్సహించాలని, వారికి మంచి విద్యను అందించడం ద్వారా వారు తమ కాళ్లపై తాము నిలబడగలరని, మహిళలకు సామాజికంగా మద్దతు ఇవ్వాలని, వారిని ప్రోత్సహించాలని, వారి సమస్యలను అర్థం చేసుకోవాలని, వారికి చట్టపరమైన మద్దతు అవసరమైనప్పుడు వారికి తోడుగానిలబడాలన్నారు. చట్ట పరమైన హక్కుల గురించి అవగాహన కల్పించాలన్నారు. మహిళలకు తోడుగా నిలవడం ద్వారా, మనం ఒక మంచి సమాజాన్ని నిర్మించవచ్చు. మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఎస్పీ పేర్కొ న్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అట్టడుగు వర్గాల నుండి వచ్చి దేశానికి ప్రథమ పౌరురాలు అయ్యారన్నారు. ఇది ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం. ఆమె జీవితం నిరూ పిస్తుందన్నారు. కృషి, పట్టుదలతో ఎవరైనా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు అన్నారు. విద్యార్థినిలు చదువులో ఇతర రంగాలలో ఉన్నత స్థానాలను సాధించాలని ఎస్పీ ప్రోత్స హించారు. ప్రతి ఒక్కరిలోనూ ఏదో ఒక ప్రత్యేక సామర్థ్యం ఉంటుంది, దానిని గుర్తించి అభివృద్ధి చేసుకోవాలన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవడం ద్వారా వారి జీవితాలను ఉన్నతంగా మలుచుకోవచ్చు. కలలు కనడం వాటిని సాధించడం ద్వారా వారు దేశానికి మంచి పౌరులుగా ఎదగగలరన్నారు. అంతేకాకుండా



త్వరలో జిల్లాలో బాల బాలికలలు, యువతులు, మహిళలలు, వృద్ధుల కోసం “భరోసా” అనే కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు, ఏదైనా సమస్య వస్తే మీ స్కూలు కళాశాల ఇంకా కొన్ని ప్రాంతాలలో “భరోసా బాక్సులు” ఏర్పాటు చేస్తామని, మీకు సమస్య వచ్చినప్పుడు ఒక పేపర్ మీద వ్రాసి భరోసా బాక్సులో వేయాలని, మీ సమస్యను పోలీసు వారు తెలుసుకొని, మీకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పోలీసులు సహాయ సహకారాలు అందిస్తారన్నారు. కళాశాలల నుండి తిరిగి ఇంటికి వెళు తున్న సమయంలో, మీ రక్షణ కోసం డ్రోన్ కెమెరాల ద్వారా పెట్రోలింగ్ నిర్వహిస్తామని విద్యార్థినులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) వెంకటాద్రి , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, రాజా రమేష్, రాయచోటి పట్టణ సీఐ, చంద్రశేఖర్, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ, రవిశంకర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ, విశ్వనాథరెడ్డి, పట్టణ ఎస్ఐలు, ఉమెన్ పోలీసులు, మహిళా పోలీసులు మహిళా హెూంగార్డులు, పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది హెూంగార్డులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సృష్టికి మూలం మహిళలు

### రాయచోటి ప్రభుత్వాసుపత్రిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** సృష్టికి మూలం సహనానికి మారు పేరు మహిళలని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే సీనియర్ డాక్టర్ కోటేశ్వరి అన్నారు. శనివారం నాడు రాయచోటి పట్టణం ఏరియా ఆసుపత్రి సమావేశ హాల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు జిల్లా ఎయిడ్స్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ యూనిట్ ఆదేశాల మేరకు నివారణ మరియు నియంత్రణ సంస్థ పిసిఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీనియర్ డాక్టర్ కోటేశ్వరి మరియు డాక్టర్ అర్చన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటేశ్వరి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలికల పుట్టుక తగ్గిపో తుందనిదీనిపై మహిళలు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమెపేర్కొన్నారు. అనంతరం డాక్టర్ అర్చన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని కావున మహిళలను చులకన చేయరాదని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో అక్కడక్కడ మహిళలపై అఘాయిత్యాలు జరుగుతు న్నాయని వాటిని ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ సుకుమార్ మాట్లాడుతూ అమ్మాయిలు పుడుతున్నారని తల్లిదండ్రులు అధైర్య పడరాదని మహిళలు పురుషులతో సమానమని పేర్కొన్నారు. రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఎన్ని ఇబ్బందులు ఉన్నా తన పిల్లల పట్ల తన కుటుంబం పట్ల అహర్నిశలు పనిచేయడం అలుపెరగని వారు అన్నారు. సమావేశంలో ప్రాజెక్ట్ మేనేజర్ టి. స్వాతి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసి అమ్మాయిలు అయితే కడుపులోనే చంపేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నిర్ధారణ పరీక్షలు చేసేవారు గర్భంలో ఉన్న శిశువు యొక్కలింగనిర్ధారణ తల్లిదండ్రులకు తెలియజేయరాదని ఆమె కోరారు



**డాక్టర్లకుసన్మానం...** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా డాక్టర్లు కోటేశ్వరి, అర్చనలను పిసిఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ సిబ్బందికేక్‌కట్‌చేసిదుశ్శాలవాలతోపుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈకార్యక్రమంలో పిసిఎస్ఎస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## అక్షర గొబ్బిళ్ళ స్కూల్ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలంలోని గొల్లపల్లి రోడ్డుకు వెళ్ళు మార్గంలో ఉన్న అక్షర గొబ్బిళ్ళ స్కూల్ ఆవరణలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్కూల్ యాజమాన్యం ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిమ్స్ గైనకాలజిస్ట్ గా పని చేస్తున్న డాక్టర్ సృజన మరియు రాజంపేట ప్రైవేట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న డాక్టర్ కామేశ్వరమ్మ లు హాజరయ్యారు. మొదట వారికి మహిళా దినోత్సవ సందర్భంగా శాలువాతో సన్మానించారు. మహిళ దినోత్సవ సందర్భంగా స్కూల్ ఆవరణలో మహిళల కోసం ప్రత్యేకంగా షి రూమ్ లను ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని డాక్టర్లు అన్నారు. స్కూల్ కరస్పాండెంట్ గొబ్బిళ్ళ త్రినాథ్, గొబ్బిళ్ళ శ్రీనాథ్ లు కొత్తగా ఆలోచించి మహిళల నెలసరి సమయంలో ఇబ్బందులు పడకుండా



వారికోసం షి రూమ్ లో ఏర్పాటు చేయడం మంచి ఆలోచనని డాక్టర్లు వారి అభినందించారు. ఇటువంటివి మహిళలు పనిచేస్తున్న చోట కాలేజీల్లో కూడా ఏర్పాటు చేస్తే వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పని చేసుకునే అవకాశం దొరుకుతుందని అన్నారు. స్కూల్ విద్యార్థులు గత నెలలో జాతీయస్థాయిలో విజయం సాధించిన వారికి అవార్డులుఇచ్చిసత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆనందంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేటమండలందలవాయి పల్లి ప్రాథమిక పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థుల తల్లులు,విద్యార్థినులువేడుకలలో ఉత్సా హంగా పాల్గొన్నారు. మహిళలు, బాలికలుకేక్ కట్ చేశారు. పిల్లలు సాంస్కృతిక కార్యక్ర మాలలో భాగంగామగువా. మగువా.. అనే పాటకు నృత్యం చేసిఅందరిని అలరించారు. ఉపాధ్యాయులురమణమాట్లాడుతూమహిళల హక్కులు,సాధికారత,మహిళాప్రాధాన్యతను తెలపడమే మహిళా దినోత్సవ ప్రధాన ఉదేశ్యం అని,నేటి మహిళలు అన్నింటా ముందంజలో ఉన్నారని...గొప్పవారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థినులు గొప్పవారు కావాలని అన్నారు.





## ఘనంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని స్థానిక రంగసముద్రం రోడ్డు నందు గల ఆదిత్య డిగ్రీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంద్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్ మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలకు ఎప్పుడైతే ప్రాధాన్యత ఉంటుందో అప్పుడే దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. మహిళా సాధికారత కల్పించడం అనేది మహిళలను సామాజిక, ఆర్థిక,రాజకీయ,కుల లింగ ఆధారిత వివక్షల నుండి విముక్తులను చేయడమే అని పురుషుల మాదిరిగానే స్త్రీలు సమాన హక్కులు మరియు అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా వివిధ క్రీడలలో మరియు విద్యారంగంలో ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్,ఎన్ఎస్ఎస్‌కో-ఆర్డినేటర్ బి. రాజేంద్రనాయక్‌అధ్యాపకులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం
9 మార్చి 2025

# బెటాలియన్‌లో మహిళా దినోత్సవం వేడుకలు




## కమాండెంట్, కే ఆనంద రెడ్డి

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మహిళా దినోత్సవం సందర్భంగా 11వ ఏపీఎస్పీ బెటాలియన్ లో వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు కమాండెంట్ కే. ఆనంద రెడ్డి తెలిపారు. మండలంలోని భాకరాపేట సమీపంలోని 11వ ఏపీఎస్పీ బెటాలియన్ లో మహిళా దినోత్సవం సందర్భంగా కమాండెంట్ కే. ఆనంద రెడ్డి ఆధ్వర్యంలో బెటాలియన్ లోని యూనిట్ హాస్పిటల్ నందు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. వైద్య శిబిరంలో డాక్టర్ ఆర్. శిరీషా, డాక్టర్ జీ. దివ్య రాణి, యూనిట్ మెడికల్ ఆఫీసర్ హాజరై వైద్య సేవలను అందించారు. మెడికల్ క్యాంపు నందు దాదాపు 150 మంది వరకు ఆఫీసర్స్, మెన్ యొక్క కుటుంబ సభ్యులు బెటాలియన్ చుట్టూ పక్కల గ్రామ ప్రజలకి చిన్నపిల్లకు, వృద్ధులకు వచ్చిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితమందులుపంపిణిచేశారు. కార్యక్రమంలోఅడిషనల్ కమాండెంట్, డీ. నాగేశ్వరప్ప, డి.ఎస్.పి./ అసిస్టెంట్ కమాండెంట్లు కే వెంకట రెడ్డి, బి. వెంకట శివుడు, ఎం. థియోఫిలస్, ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు, ఏఆర్ఎస్ఐలుపోలీస్‌సిబ్బందియూనిట్‌హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.




# పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో మొక్కలు నాటిన బోదేషా

**పీలేరు మేజర్‌న్యూస్ :** బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర, ఉమ్మడి జిల్లాల తిరుపతి ,చిత్తూరు ,అన్నమయ్య అధ్యక్షుడు బోదేషా శనివారం స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో తన ఆటో యూనియన్ సిబ్బందితో కలిసి 50 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలఆవరణంలోఎలాంటి నీడ లేకపోవడంతో ఎండాకాలంలో రోగులు ఎండలో ఉండటం గమనించానని. పాత వైద్యశాల ఆవరణంలో ఉన్న చెట్లని తీసివేశారని కొత్త



వైద్యశాల ఏర్పాటు చేసినప్పుడు అధికారులు నాయకులు మొక్కలు నాటి ఉంటే ఇప్పటికీ ఐదు సంవత్సరాల మొక్కలు అయ్యుం దేవని. ఈ విషయాన్ని గమనించిన తాను తన ఆటో యూనియన్ నాయకులతో కలిసి, మొక్కలు నాటించానని. ఎండలు ఉన్నప్పటికీని వాటి సంరక్షణ బాధ్యత బిస్మిల్లా ఆటో యూనియన్ తీసుకుంటుందని మొక్కలకు సరియైన భద్రత కూడా కల్పించే బాధ్యతను తీసుకుంటామనిఆయనతెలిపారు. ఈ కార్యక్ర మంలో మహిళల దినోత్సవం సందర్భంగా మహిళా వైద్యురాలు డాక్టర్ నాగవేణి, శ్రీలత మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఆటో డ్రైవర్లు హరి, బావాజీ, ఇబ్రహీం, మదన, సుబ్బు, భవాని,చంద్ర,సయ్యద్‌పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని కలిసిన తంబళ్లపల్లి నాయకులు




**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** రాజంపేట ఎమ్మెల్యే,వైసీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్ రెడ్డిని తంబళ్లపల్లి నియోజకవర్గం, బి.కొత్తకోట మండలానికి చెందిన వైకాపా నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.వైకాపా అన్నమయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సాంబశివ,తంబళ్లపల్లి నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి హరి,నియోజవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు రెడ్డి శేఖర్,కురుబలకోట మండలం ఎర్రబల్లి సర్పంచ్ ఈశ్వరలు ఆయనను కలిసినవారిలో ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఈ పదవులు కేటాయించినందుకు జిల్లా అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో సత్కరించడం జరిగిందన్నారు.తమకు ఈ పదవులు రావడానికి కారకులైన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి,మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా 2029లో మళ్లీ వైసీపీని తీసుకొచ్చి, జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకునేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు తెలిపారు.

## ఆడపడుచులకు పసుపు,కుంకుమలతో చీరలు పంపిణీ



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** మహిళా దినోత్సవం సందర్భంగా ఓబుళవారిపల్లి మండలం,కోర్లకుంట బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షులు ముక్క రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిధులు ఏపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయకుడు గ,సీనియర్ నాయకులు వీటి చెంగల్ రెడ్డి పాల్గొని భారీగా మహిళలను ఆహ్వానించి కెక్ కట్ చేసి పసుపు, కుంకుమలతో చీరలు పంపిణీ చేసి ఆడపడుచులను గౌరవించడం జరిగింది,కార్యక్రమంలోబిజెపినాయ కు లు, కార్యకర్తలుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.




## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవసందర్భంగా శనివారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి సుధాకర్‌నేతృత్వంలోసిబ్బంది వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మహిళలకు శాలువా వేసి బహుమానంఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం కార్యదర్శి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళల పాత్ర హర్షించదగ్గ విషయం అన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ముందు వరుసలో ఉన్నారన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమదేవి, మదర్‌తెరిసా,వంటిమహిళలుచరిత్రలో నిలిచారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని మహిళలు ముందుకు నడవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రతి రంగంలోనూ మహిళలు రాణించి ముందుకు నడవాలన్నారు. పురుషుల్లోనూ మహిళలు ఏ విషయంలోనూ తీసిపోకుండా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో భానుప్రకాష్‌రాజు,బాలరాజు.శివరాజు,కట్టా. యానాదయ్య, కార్యాలయ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ అనితా దీప్తి

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో జరిగిన మహిళా దినోత్సవ సభలో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ అనితా దీప్తి .అన్నమయ్య జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ బి సి జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సభలో అనితా దీప్తి మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను గురించి మరియు తెలుగు దేశం పార్టీ 1983 సంవత్సరంలోఅధికారంలోకి వచ్చిన తరువాత సర్గీయ నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తిలో పురుషులతో సమాన హక్కుకల్పించిన విధానం, స్థానిక సంస్థల లో 33 శాతం రిజర్వేషన్ లు కల్పించారని,అలాగే ఈ నాటి డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసినది మన ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడునీ వ్యాఖ్యానించారు. మహిళసాధికారత కొరకు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎలా కృషి చేశారు,చేస్తున్నారు



అని ప్రసంగించారు.మహిళలకు రాజకీయాలలో అత్యున్నత స్థానం కల్పించారు. ప్రతిభా భారతి ని శాసన సభ స్పీకర్ గా చేసినది కూడా నారా చంద్రబాబు నాయుడు అని సభను ఉద్దేశించి ప్రసంగించారు,అనంతరం ముఖ్య అతిథి అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి జిల్లా కలెక్టర్ కి ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేసినారు, ఈ కార్యక్రమంలోమహిళలు భారీగా పాల్గొన్నారు అలాగే జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు పాల వ్యాను ఢీ , ఇద్దరు మృతి

**కెవిపల్లి మేజర్ న్యూస్ :** శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాల్లోకెళ్తే కె.వి పల్లి మండలం మహల్ క్రాస్ టర్నింగ్ వద్ద ఏపీఎస్ఆర్టీసీ బస్సు రాయచోటి నుంచి చెన్నైకి వెళ్తున్న సమయంలో టాటా ఏసీ పాల వ్యాన్ వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ ఢిల్లీ బాబు (33), టి వెంకటేష్ (23) అక్కడకక్కడే మృతి చెందారు. ఇరువురు మృతదేహాలను పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కేవీ పల్లి సబ్ ఇన్స్పెక్టర్ వి.చిన్న రెడ్డప్ప తెలిపారు.



## మహిళా దినోత్సవం రోజునే చెరువులో తేలిన మహిళ మృతదేహం



**మదనపల్లి రూరల్ మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా మదనపల్లెలో మహిళా దినోత్సవం రోజునే విషాదం నెలకుంది. స్థానిక తట్టివారిపల్లె చెరువులో శనివారం బయట పడిన మహిళ మృతదేహం స్థానికులలో కలకలం రేపింది. మదనపల్లె - సిటిఎం రోడ్డులోని తట్టివారిపల్లి చెరువులో శనివారం మహిళ శవం నీటిలో తేలియాడుతూ కనిపిస్తుండడాన్ని స్థానికులు గుర్తించి తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై స్పందించిన సిఐ కళా వెంకటరమణ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మహిళది ఆత్మహత్యా లేక ఇతర ఏవైనా కారణాలు ఉన్నాయా అనేది తెలియరాలేదన్నారు.

# త్రాగునీటి సమస్యను తలెత్తకుండా చూడండి..

**కెవిపల్లి మేజర్ న్యూస్ :** కంభం వారి పల్లి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఈశ్వరమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. మండలంలోని సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎంపీపీ ఈశ్వరమ్మ కోరారు. నీటి సమస్య ఎక్కడ తలెత్తకుండా చూసుకోవాలని, ఈశ్రమ కార్డ్ లాభాలను లాభాలను ఎంపీడీవో అధికారులకు ప్రజాప్రతినిధులకు వివరించారు.



# రైల్వే కోడూరుకు ఎమ్మెల్సీ యోగం ఉందా? -కోడూరు నాయకులు.

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** ఉమ్మడి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రైల్వేకోడూరులోని టిడిపి సీనియర్ నాయకులు, ఇటీవల చేరిన నాయకులు ఎమ్మెల్సీ పదవీ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నట్లు తెలిసింది. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో దాదాపు 2004 తర్వాత 2025 లో మొదటిసారిగా ఉమ్మడి నాయకత్వంలో ఎట్టకేలకు జనసేనకు సంబంధించిన ఎమ్మెల్యే గెలవడంతో ఇక్కడ ఉన్న నియోజకవర్గస్థాయి నాయకులు ఎవరికి వారుగా ఎమ్మెల్సీ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. కాగా రైల్వే కోడూరు నియోజక వర్గం ఎమ్మెల్సీ పదవీ యోగం ఉంటుందా లేదా అన్న అనుమానాలు రైల్వే కోడూరు నియోజకవర్గస్థాయి నాయకులు అన్ని మండలాలలో చర్చించుకుంటున్నారు. బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఎమ్మెల్సీ సాధించాలనే తపనతో ఒక నాయకుడు కట్టుదిట్టంగా కుటుంబ సభ్యులతో తాడేపల్లి లోని మఖాం వేశారని తెలిసింది. అయితే గతంలో అధికార పార్టీకి పనిచేసిన ఒక నాయకుడు ముమ్మరంగా ముఖ్య నాయకులతో మంతనాలు చేసి ఏదో ఒక రూపంలో ఎమ్మెల్సీ స్థానాన్ని సంపాదించాలనే ఉద్దేశంతో వారి వారి ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారని రైల్వే కోడూరు నియోజకవర్గంలో చర్చలు తండోపతండాలుగా కొనసాగుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ సీనియర్ నాయకుడు గతంలో టిడిపి జెండాలు మోసి ఎట్టకేలకు అధికారం సాధించాలనే ఒక ఉద్దేశంతో ముమ్మరంగా రైల్వే కోడూరుకు నాయకుడు ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన వర్గీయులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. అయితే ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఒక నాయకుడు తనపై గౌరవమైన ఉద్దేశం అధిష్టానానికి ఉందని అదే కోవలో ఇక్కడ అభ్యర్థిని గెలిపించుకొని పార్టీకి వేరే విధేయుడుగా గుర్తింపు పొందిన సందర్భంలో తనకు తప్పక ఏదో ఒక రూపంలో పదవి ఖరారౌతోందని, ఆశలు పల్లకిలో ఉన్నారు. ఆయనకంటూ ఆయన తనకు సంబంధించిన అధిష్టానం తో ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే రైల్వే కోడూరు నియోజకవర్గం లో ఎవరికి ఎమ్మెల్సీ పదవి దక్కుతుందో నన్న అనుమానాలు పార్టీలలో చర్చలు జోరుందుకున్నాయి. ఏది ఏమైనప్పటికీ రైల్వేకోడూరు నియోజకవర్గానికి ఎమ్మెల్సీ పదవి వస్తుందో రాదో అన్న విషయాలను రానున్న రోజుల్లో బయటకు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అధిష్టానం పార్టీకి విధేయుడుగా ఉన్న వారిని గుర్తించి పదవిని కట్టబెడతారని వార్తలు కూడా లేకపోలేదు. ముఖ్యంగా ఈ దఫా అధిష్టానం ఎవరికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వబోతారో వేచి చూడాల్సిందే.

# భాకరాపేటలో వాహనాలు తనిఖీ



**సిద్ధవటం మేజర్ న్యూస్:** కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట చెక్పోస్ట్ సమీపాన శనివారం సాయంత్రం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు విస్తృతంగా వాహనాలు తనిఖీ చేశారు మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట చెక్ పోస్ట్ సమీపాన శనివారం సాయంత్రం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు విస్తృతంగా వాహనాలు తనిఖీచేబట్టి వాహనదారులకు పలు సలహాలు సూచనలు అందించారు ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని నేషనల్ హైవే పై ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని దానివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ ప్రమాదాలు నివారించుటకు హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని అతివేగం ప్రమాదకరమని ఆయన వాహనదారులకు సలహాలు సూచనలు అందించారు కార్యక్రమంలో మండల ఇంచార్జ్ ఎస్ఐ శివప్రసాద్ స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఇన్చార్జి మంత్రిని కలిసిన టిడిపి నాయకులు

**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి అన్నమయ్య జిల్లా కేంద్రంలో పర్యటన భాగంగా విచ్చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని సుండుపల్లి టిడిపి నాయకులు శివరాం నాయుడు, ఎక్స్ ఎంపీటీసీ బాబు నాయుడు, మండల టిడిపి నాయకులు సురేష్ నాయుడు మస్తాన్ బాబు లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రాయచోటి నుండి సుండుపల్లి వరకు జరుగుతున్న డబుల్ రోడ్డు నిర్మాణం అర్ధరాంతరంగం నిలిచిపోయిందని ఎంతోమంది వాహనదారులు ప్రమాదం దుర్మరణం చెందుతున్నారని వెంటనే నిర్మాణ పనులను చేపట్టాలని, మండల ప్రజలను రోడ్డు ప్రమాదాల నుండి కాపాడాలని అర్జీని సమర్పించారు. వెంటనే స్పందించిన ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వెంటనే ఆరాధిసి సంబంధిత అధికారులకు వెంటనే డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు.



# నిరుద్యోగుల జీవితాలతో వారి యొక్క భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు : ఏఐవైఎఫ్




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం నందు అఖిల భారత యువజన సమైక్య అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు దార్ల రాజశేఖర్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు దార్ల రాజశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు తమ యొక్క మేనిఫెస్టోలో పొందుపరిచి ప్రజలకు ఇస్తామన్న హామీలను వెంటనే నెరవేర్చాలని వాటిలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ, 20 లక్షల ఉద్యోగాలు ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా విఫలం అవుతుందని ఆయనన్నారు వారు ఇచ్చినటువంటి హామీలను నమ్మి తమ భవిష్యత్తు ఏదో బాగుపడుతుందని బాబు వస్తే జాబ్ వస్తుందని కూటమి ప్రభుత్వాన్ని ఓటేసి గెలిపిస్తే 9 నెలలు అవుతున్న ఇంతవరకు నిరుద్యోగులకు గురించి మెగా డీఎస్సీ గురించి పట్టించుకున్నటువంటి పాపాన పోలేదు ఉద్యోగాలు లేక నిరుద్యోగులు తమ యొక్క జీవితాన్ని ఎంత దుర్భరంగా, చాలీచాలని కూలి పనులకు పెయింట్ పని , కమ్మి పని, బేల్దారి పనులు, వంటి అనేక పనులకు వెళ్లి అష్ట కష్టాలు పడుతూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు ఎంత చదివిన ప్రయోజనం లేదని ఎంతగానో రోదిస్తున్నారు కాబట్టి కూటమి ప్రభుత్వం వారి యొక్క గోడు అర్థం చేసుకొని వెంటనే వారికి నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ వెంటనే విడుదల చేయాలని అలాగే వాలంటీర్లకు పదివేల జీతం ఇచ్చి వారి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్, అఖిల భారత యువజన సమైక్యగా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి శెట్టిపల్లి పెంచలయ్య, మండల నాయకులు పాలు తొట్టి విజయ్ పాల్గొన్నారు.

# సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : సిడిపిఓ సౌభాగ్యమ్మ



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** సమాజంలో మహిళలు అందరూ అన్ని రంగాలలో ముందుకు రాణించాలని అప్పుడే సమాజానికి ఒక మార్గదర్శకం అవుతుందని రైల్వేకోడూరు సిడిపిఓ సౌభాగ్యమ్మ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన భేటీ బచావో బేటి బడావొ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని రైల్వేకోడూరు తాసిల్దార్ కార్యాలయ సమావేశ మందిరం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిడిపిఓ సౌభాగ్యం మాట్లాడుతూ స్త్రీ సమాజ మార్గదర్శకమని స్త్రీ లేకపోతే సమాజమే లేదని ఆమె అన్నారు. సమాజంలో స్త్రీ పాత్ర ఎంతో ముఖ్యమని ఆమె అన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని మగవారితో పాటు స్త్రీలు కూడా అన్ని రంగాలలో ముందంజ లో ఉన్నారని ప్రభుత్వాలు కూడా అన్ని రంగాలలో మహిళలకు కోటా ఇచ్చారని అన్నారు. రాజకీయ సిని రంగ , పలు పదవుల్లో సమాన హోదాలతో పనిచేస్తున్నారని ఆమె అన్నారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి కోడూరు పుల్లంపేట ఓబులవారిపల్లె చిట్వేలి మండలాలకు చెందిన అంగన్వాడీ సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిడిపిఓ సౌభాగ్యమ్మ ను పూలమాలలతోను శాలువాలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ లో పనిచేస్తున్న ఉద్యోగి చంద్రశేఖర్ ని ఘనంగా సన్మానించారు. కాగా ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మతోపాటు ఏసి డిపిఓ సరళాదేవి , సి అనసూయ, ఓ మణమ్మ ఎం గుణవతి ఎస్ వెంకటరత్నమ్మ కే యశోద వై ప్రవళిక కే సుబ్బలక్ష్మి గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ ఎన్ ప్రార్ధసారథి ఎం నిర్మల, వై నిర్మల దేవి, ఎం జయ లక్ష్మమ్మ, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు శ్రీ వాసవి వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా వనిత క్లబ్ తరఫున 60 సంవత్సరములు నిండిన 5 మంది దంపతులకు వడి బియ్యం కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు వాసవిమాత బాలాలయం నందు నిర్వహించడము జరిగినది. ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వాసవియన్ కేసిజిఎఫ్ పొన్నూరు నిరంజన్ బాబు వాసవియన్ కేసిజిఎఫ్ డిస్టిక్ కోఆర్డినేటర్ వేమా వెంకట కిషోర్ బాబు వాసవియన్ కేసిజి ఎఫ్ రీజియన్ చైర్మన్ గాధంశెట్టి సుమన్ కుమార్ రీజియన్ సెక్రెటరీ తిరునామల కుమార్ వాసవియన్ కేసిజిఎఫ్ జోన్ 1 చైర్మన్ శ్రీమతి వేమ మంజుల వాసవి క్లబ్ రైల్వేకోడూరు ప్రెసిడెంట్ తిరునామల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కలువ సోమశేఖర్, కోశాధికారి టంగుటూరి దశరథ వాసవి కుటుంబ సభ్యులు మరియు వనిత క్లబ్ రైల్వేకోడూరు ప్రెసిడెంట్ తిరునామల లీలావతి ప్రధాన కార్యదర్శి పెసల పద్మావతి కోశాధికారి బైసాని చైతన్య మరియు వనిత కుటుంబ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగినది





# ఎల్లమ్మ తల్లికి పూజలు అభిషేకములు

**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి మండల కేంద్రానికి సమీపంలోని చెన్నం శెట్టిపల్లి అలాగే మల్లక్క గారి పల్లి లో ఉన్న సుండుపల్లి ఎల్లమ్మ ఆలయాల్లో తిరుణాల ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు అభిషేకంలో నిర్వహించారు చెన్నం శెట్టిపల్లిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి హోమం ఏర్పాటు చేసి హోం పూజలు అభిషేకములు నిర్వహించారు. పుట్ట బంగారు తెచ్చి పూజించడంతోపాటు పొంగుపాలు పెట్టి కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించి వేద పండితులు శంకర శాస్త్రి ఆధ్వర్యంలో హోమ పూజల్లో గ్రామస్తులు పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. మల్లక్క గారి పల్లి లో అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకంలో నిర్వహించారు. రాత్రులందు అమ్మవారి కథను ఆశాదిచే పించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కలగా గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు.

# సమాజ సేవలో మహిళల పాత్ర అమోఘం

### చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఆనందన్




**మదనపల్లి టౌన్ మేజర్‌న్యూస్:** సమాజ సేవలో మహిళల పాత్ర అమోఘమని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఆనందన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రాంగణం నందు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన మహిళామూర్తులు వారి అనుభవాల గురించి పిల్లలు మరియు సభికులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి నిమ్మనపల్లి మండల విద్యాశాఖాధికారి పద్మావతి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి ప్రియాంక, మొలకల చెరువు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కవిత, వాసవి ఉమెన్స్ క్లబ్ రేఖ ప్రవీణ్,పూర్ణిమా శ్రీధర్, పూర్ణిమా సునీల్, భార్గవి, ఉమా, నిర్మల, జడ్పీ హైస్కూల్ విశ్రాంత ఉపాధ్యాయిని పుణ్యవతి, చైతన్య చైతన్య సేవా సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్, కవితా రాణి, గిరిజమ్మాల్, అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్ బాబు, కృష్ణ చరణ్, నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆంధ్ర, తెలంగాణ చైర్మన్ తనకంటి వేణుగోపాల్ రెడ్డి మరియు మహిళలు గ్రేట్ విజన్ సొసైటీ సిబ్బంది రాణమ్మ, బైసాని ఉషా రాణి, రూప ముత్తు ఆంగ్ల మాద్యమ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఆనంద వృద్ధాశ్రమ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అమోఘమన్నారు. నారీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళ తల్లి, చెల్లి, ఇల్లాలిగా సమర్థ వంతమైన పాత్ర పోషిస్తున్నారన్నారు. మహిళలను గౌరవించడం భారతదేశ సంస్కృతి గొప్పతనమన్నారు. పురుషులకు సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థిక స్వాలంబన దిశగా మహిళలు అడుగులు వేస్తుండడం శుభ పరిణామన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన మహిళామూర్తులకు దుశ్యాలువ, ప్రశంసా పత్రాలతో సత్కరించారు.




## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**కురబలకోట మేజర్‌న్యూస్:** శ్రీజ మహిళ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ తిరుపతి వారి ఆధ్వర్యంలో కురబలకోట బీఎంసీయు పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం జరిగిన ఈ వేడుకల్లో భాగంగా ఆటల పోటీలు నిర్వహించి ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు తిరుపతి సీఎంఆర్ షాపింగ్ మాల్ అందించిన చీరలను శ్రీజ కంపెనీ చైర్మన్ సిద్ధారెడ్డి శ్రీదేవి, ఏరియా మేనేజర్ కృష్ణప్పలు అందజేశారు. శ్రీజ కంపెనీతో గత పది సంవత్సరాలుగా కొనసాగుతున్న మహిళకుమిల్టన్‌వాటర్‌బాటిల్స్‌బహుమతులుఅందజేశారు. అలాగే ఇండియన్ బ్యాంకు మేనేజర్లు మహిళలకు ఇండియన్ బ్యాంకు అందిస్తున్న సేవలను వివరించారు. ఈకార్యక్రమంలోపి.ఐ.బిఅధికారిశంకర్, మదన పల్లి, కురబల కోట, ఇండియన్ బ్యాంకు మేనేజర్లు మాట్లాడుతూ శ్రీజ డైరీ కీ పాలు సరఫరా చేస్తున్నమహిళలకు రెండు లక్షల వరకు లోను ఇవ్వడం జరుగు తుందన్నారు. మహిళ రైతులు మాట్లాడుతూ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించి నందుకుశ్రీజకంపెనీకి,బహుమతులు అందించిన సీఎంఆర్ కంపెనీకిధన్యవాదాలుతెలియజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్స్ చిట్టిబాబు, ఆంజినేయులు ,కురబలకోటఏరియాపరిధిలోనిగ్రామాలశ్రీజసభ్యులు పాల్గొన్నారు.

# నవ సమాజ నిర్మాణంలో మహిళా కార్మికుల పాత్ర ఎనలేనిది

### పారిశుధ్య మహిళా కార్మికులకు ఘన సన్మానం – ఏబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి



**మదనపల్లి టౌన్ మేజర్ న్యూస్:** నవ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎనలేనిదని ఏబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి కొనియాడారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సొసైటీ కాలనీ లోని పీహెచ్ వర్కర్స్ డివిజన్ మహిళా పారిశుద్ధ్య కార్మికులకు భాస్కరాచారి తొలుత మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో వారు చేస్తున్న సేవలను అబినందిస్తూ దుశ్శాలువలతో సన్మానించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి పారిశుధ్యాన్ని మెరుగు పరచడంలో మహిళా కార్మికులు కీలక భూమిక పోషిస్తున్నారని ప్రశంసించారు. వారు అందిస్తున్న సేవలకు ఎంత చేసినా తక్కువేనన్నారు. తల్లి జన్మనిస్తే, మహిళా కార్మికులు ప్రజల ఆరోగ్యంగా ఉండడానికి పరిసరాలు పరిశుభ్రం చేయడంలో అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సేవలందిస్తున్నారన్నారు. కోవిడ్ మహమ్మారి కోరలు చాచిన సమయంలోను ప్రాణాలు పణంగా పెట్టి సేవలు అందించిన ఘనత మహిళ కార్మిక శక్తి కే ఉందన్నారు. ప్రజలతో నిత్యం మమేక మవుతూ అనేక విధాల సేవలు అందిస్తున్న మహిళా కార్మిక లోకానికి రుణపడి ఉంటామన్నారు. వారు అందిస్తున్న సేవలకు వెల కట్టలేమని కితాబిచ్చారు. సమాజంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందడుగు వేస్తున్న నారీ లోకానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్మికులు గౌరమ్మ, పాలేటమ్మ, సిద్దమ్మ, చిన్నమ్మ, అనిత, లక్ష్మీదేవమ్మ, వెంకట రమణమ్మ, లక్ష్మమ్మ, మేస్త్రి శంకర, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించాలి

### – డిప్యూటీ తహసీల్దార్ పిరోజ్ ఖాన్



**మదనపల్లి టౌన్ మేజర్ న్యూస్:** పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించాలని డిప్యూటీ తహసీల్దార్ పిరోజ్ ఖాన్ ఆకాంక్షించారు. అన్నమయ్య జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. మౌలాలి ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామాగ్రి వితరణ చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట గల యస్.సి. బాలికల హాస్టల్ నందు నిర్వహించారు. ఇందులో భాగంగా పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్, పెన్నులు, స్కేలు, పెన్సిల్లు, పౌచులను మదనపల్లి సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ పిరోజ్ ఖాన్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్బంగా డిటి పిరోజ్ ఖాన్‌మాట్లాడుతూపబ్లిక్‌పరీక్షలను విద్యార్థులు చక్కగా రాసి, ఉత్తమ ఫలితాలను సాధించి, భవిష్యత్తులో మంచి ప్రయోజ కులుగా ఉత్తమపౌరులుగాఎదగాలనిఆకా ంక్షించారు. అంతే కాకుండా ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయు లకు కీర్తిని తీసుకురావాల న్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి యస్. మౌలాలి మాట్లాడుతూ పదవ తరగతి విద్యా ర్థులు పరీక్ష పత్రాన్ని చక్కగా చదువుకొని, సరైన సమాధానాలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈకార్యక్రమంలోరఘు, మునిరాజా,బంగారమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళ తలుచుకుంటే సాధించలేనిదంటూ ఏదీ ఉండదు

### – వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కల్పన – మిట్స్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**కురబలకోట మేజర్ న్యూస్:** మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కల్పన మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ అని, మహిళ తలుచుకుంటే సాధించలేనిదంటూ ఏదీ ఉండదన్నారు. ప్రపంచవ్యాప్తంగామహిళలంతాశాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవడానికి ఐక్యరాజ్య సమితి కట్టుబడి ఉందన్నారు. మహిళలు అన్ని రంగాలలో పోటీ పడుతూ విజయం సాధిస్తున్నారన్నారు. వివక్షవేధింపులు,సాధింపులున్నా,అవకాశాలు రాకపోయినా, అవమానాలు ఎదురైనా మహిళలు వాటిని ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని నారీ లోకానికి పిలుపునిచ్చారు. స్త్రీ సమానత్వం, సాధికారతే సమాజ ప్రగతికి మూలమని స్పష్టం చేశారు. మహిళా సాధికారత సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ షణ్ముగ ప్రియ మాట్లాడుతూ ఇంటాబయట మహిళలు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు సమాజంలో మహిళను గౌరవించడం, సమానత్వం, ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు తగిన స్వేచ్ఛా స్వాతంత్రాలు కల్పిస్తే ప్రతిరోజు మహిళ దినోత్సవమే అవుతుందన్నారు. అనంతరం మహిళలకు నిర్వహించిన కార్యక్రమాలలో విజేతలకు బహుమతులను అందజేశారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ఎంపీటీసీలకు సన్మానం

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కేంద్రపార్టీకార్యాలయంనందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఎస్ కొత్తపల్లి సర్పంచ్ శైలజ, పుష్పలత ఎంపిటిసి కోడూరు ముగ్గురు మహిళా నాయకురాలు నారాయణమ్మ, బుజ్జమ్మ గౌసియా బేగంకు పూలమాలలు దుశాలవలతో సన్మానించిన పార్టీ నాయకులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి గుంతకల్ రైల్వే డివిజన్ నెంబర్, కోడూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర సుబ్బరామ రాజు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తన్నీరు ఆంజనేయులుఎంపీటీసీసిక్కి, ఎస్ కరిముల్లా వార్డు సభ్యులుల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి దామర్ల సిద్దయ్య, జిల్లా కార్యదర్శి దావాలా రమణ, శ్రీను మరియు నాయకులు కార్యకర్తలు మొదలగువారు పాల్గొన్నారు.

